
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 9 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 9 August 2024 PAGES : 8 PRICE : 3/-

## లోక్‌సభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు

- విపక్షాల అభ్యంతరం..
- ముస్లిం సమాజం మెచ్చుకునే బిల్లుగా పేర్కొన్న కేంద్రం..
- వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు
- గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించలేదు
- ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదు






## డైలామాలో బీఆర్ఎస్ క్యాడర్

త్వరలోనే కవితక్క వస్తది.. అక్క నేను గల్లీ గల్లీ తిరుగుతాం.. పార్టీకి మళ్ళీ మంచి రోజులు వస్తాయి అంటూ ఇటీవల జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ క్యాడర్ లో జోష్ నింపే ప్రయత్నం చేశారు. కేటీర్ పర్యటన తర్వాత వలసలకు బ్రేక్ పడినట్లే అని బీఆర్ఎస్ హైకమాండ్ భావించింది. కానీ మీటింగ్ జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే కోరుట్ల మున్సిపల్ ఛైర్పర్సన్ అనూహ్యంగా కాంగ్రెస్ గూటికి చేరారు. త్వరలోనే మెట్ పల్లి మున్సిపల్ లో కొద్ది మంది ముఖ్య కౌన్సిలర్లు కూడా హస్తం గూటికి చేరతారనే ప్రచారం ఊపందుకుంది.



## ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయింది

- ప్రపంచ భౌగోళిక రాజకీయ వాతావరణం మారుతున్న స్థితిలో ఉంది
- రెండు యుద్ధాల కారణంగా ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయింది
- మనం చుట్టూ చూసిన సమయంలో ప్రపంచం కల్లోలం ఉందని కనిపిస్తుంది
- లిబియా, సిరియా, యెమెన్, అర్మేనియాలో యుద్ధాలు కొంతకాలంగా శాంతించింది
- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

# తెలంగాణకు పెట్టుబడులు నిజమే

- కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ
- పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారు
- టెక్నాలజీ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడి



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులన్నీ బోగస్ అంటూ ప్రచారం జరగడాన్ని ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తీవ్రంగా ఖండించారు. మొన్న, నిన్న చేసిన కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులన్నీ వాస్తవమే అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న మీటింగుల - మిగతా3లో

## న్యాయవాదులపై పోలీసుల వరుస దాడులు

## దౌర్జన్యాలు పై కరీంనగర్ న్యాయవాదుల నిరసన

- జనగామ సిరిసిల్ల న్యాయవాదుల పై పోలీసుల వైఖరికి నిరసనగా కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల విధుల బహిష్కరణ
- దాడికి పాల్పడ్డ పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలి
- న్యాయవాదుల పై పోలీసులు చేస్తున్న దాడుల పై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించాలి
- బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగష్టు 08**
జనగామ సిరిసిల్ల కోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదుల పై అక్కడి స్థానిక పోలీసులు చేసిన దౌర్జన్యానికి దాడికి నిరసనగా బుధవారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక సివిల్ కేసు విషయంలో జనగామ కోర్టులో న్యాయవాదులు గా ప్రాక్టీస్ చేస్తున్న దంపతులు అమృత రావు కవిత లు జనగామ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా అక్కడి ఇన్ స్పెక్టర్ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తిరిగి వెళ్లిపోతున్న న్యాయవాద దంపతులను బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించి అమృత రావు అనే న్యాయవాది పై కర్కశంగా దాడి చేయడమే కాకుండా అతని భార్య కవిత అనే మహిళా న్యాయవాది పై కూడా మగ పోలీసులు చేయి వేయడాన్ని తీవ్రంగా పరిగణించి రాష్ట్ర డిజిపి తక్షణమే స్పందించి దౌర్జన్యానికి పాల్పడ్డ సంబంధిత పోలీసులను సస్పెండ్ చేసి వారి పై కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే సిరిసిల్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సురభి సత్యనారాయణ రావు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని సిరిసిల్ల జిల్లా తంగళ్ల పల్లి పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ కు వివరిస్తే అక్కడి ఇన్ స్పెక్టర్ ఇలాంటి కోర్టు ఉత్తర్వులు ఎన్నో వస్తుంటాయి వాటిని మేము పట్టించుకోమని ఉత్తర్వులను చింపి వేసి ఒక సీనియర్ న్యాయవాది అని చూడకుండా పరుష పద జాలంతో దూషించిన తంగళ్లపల్లి ఇన్ స్పెక్టర్ పై నేటికి చర్యలు తీసుకోకపోవడంతో ఆంతర్యం ఏమిటో రాష్ట్ర డిజిపి సమాధానం చెప్పాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోర్టుకు చెందిన రవి కుమార్ అనే న్యాయవాది పై కూడా ఇలాగే పోలీసులు దాడి చేసిన సంఘటన మరువక ముందే మళ్లీ ఈ రెండు సంఘటనలు జరగటం పోలీసులు అత్యుత్సాహానికి నిదర్శనమని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ వరుస సంఘటనల పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు వెంటనే స్పందించాలని దాడులకు పాల్పడ్డ సంబంధిత పోలీసులను విధుల నుండి తొలగించి వారి పై కేసులు నమోదు చేయాలని భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని తీసుకోలేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులను స్తంభింపజేసి విధులు బహిష్కరించి అన్ని కోర్టుల ముందు టెంట్ లు వేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోలీసుల ఆగడాలకు వ్యతిరేకంగా దీక్షలు ధర్నాలు చేస్తామని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి. రఘువీర్ జాయింట్ సెక్రటరీ భీమ సాహెబ్ కోశాధికారి రామగిరి శ్రీనివాస్ స్పోర్ట్స్ సెక్రటరీ మడిపెల్లి రవి మహిళా ప్రతినిధి రేణుక కార్యవర్గ సభ్యులు సుంకే దేవ కిషన్ బెజ్జంకి శ్రీకాంత్ పస్తం ఆంజనేయులు సీనియర్ న్యాయవాదులు కుసుంబ కృష్ణ రావు పెంచాల ప్రభాకర్ రావు పూరెళ్ల రాములు లింగంపల్లి నాగరాజు నర్సింగ్ స్వామి తేజ్ దీప్ రెడ్డి మోబిన్ తదితర న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీగా పెరగనున్న మద్యం ధరలు



- గడిచిన పదేళ్లలో ఏ ఏడుకాయేడు రికార్డులను తిరగరాస్తున్నాయి.
- . ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేనంతగా అమ్మకాలు సాగుతున్నాయి
- దేశంలోనే తెలంగాణ మద్యం అమ్మకాల్లో రెండో స్థానంలో నిలిచింది
- ఎక్సైజ్ శాఖకు టార్గెట్ విధించి మరీ మద్యం అమ్మకాలు సాగించింది
- ఇక మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను భారీగా పెంచింది

హైదరాబాద్

తెలంగాణలో మద్యం అమ్మకాలు గడిచిన పదేళ్లలో ఏ ఏడుకాయేడు రికార్డులను తిరగరాస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేనంతగా అమ్మకాలు సాగుతున్నాయి. దేశంలోనే తెలంగాణ మద్యం అమ్మకాల్లో రెండో స్థానంలో నిలిచింది అంటే ఏమేరకు జరుగుతున్నాయో అర్ధం చేసుకోవచ్చు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చుకుంది. జనంతో వీలైనంత ఎక్కువ మద్యం తాగించేందుకు బెల్టు షాపులను ప్రోత్సహించింది. ఎక్సైజ్ శాఖకు టార్గెట్ విధించి మరీ మద్యం అమ్మకాలు సాగించింది. ఇక మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను భారీగా పెంచింది. మూడు నాలుగుసార్లు మద్యం ధరలను కూడా పెంచింది. ఇలా మద్యంతో కోట్ల రూపాయలు ఖాజానాకు కూడబెట్టింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కూడా అదే బాటలో పయనిస్తోంది. తాము అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులు ఎత్తేస్తామన్న రేవంత్‌రెడ్డి.. ఏడు నెలలు గడిచినా ఒక్క బెల్ట్ షాపును ముట్టుకోలేదు. మద్యం అమ్మకాలపై ఎలాంటి నియంత్రణ విధించలేదు. ఎంత తాగితే అంత తాగించండి అన్నట్లుగా సైలెంట్‌గా ఉండిపోయారు. వేసవిలో బీర్ల కొరత తీర్చేందుకు కొత్త బీర్ల - మిగతా3లో

# జానకి పురం గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో వస్తువులు దగ్ధం





ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బాధితుని వేడుకోలు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 08** విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇంటిలోని వస్తువులన్నీ దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని జానకి పురం గ్రామంలో గురువారం చింత అశోక్ తండ్రి అబ్బయ్య గృహంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వలన ఇంటిలోని పరికరాలు ఫ్రిడ్జ్ ఇంట్లో వస్తువులతో పాటు ఇంటి పై కప్పు రేకులతో సహా దగ్ధం అయ్యాయని బాధితుడు తెలిపారు. అశోక్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు. విద్యుత్ అదికారులు తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ననుబోతు సమ్మయ్య కరెంట్ షాట్ సర్క్యూట్ తో నష్టపోయిన అశోక్ కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అదికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకొని బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## 13వ తేదీన ఎస్సీ వర్గీకరణ విజయ సారధి

# మంద కృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీ

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 08:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా సన్నాహక సమావేశాన్ని కేశపాగ రవీందర్ మాదిగ అధ్యక్షతన సూరారం అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం ముప్పై ఏళ్లుగా పోరాటం చేసి మాదిగ జాతి చిరకాల లక్ష్యమైన వర్గీకరణను సాధించిన సందర్భంగా ఈ నెల 13వ తేదీన మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా మందకృష్ణ మాదిగ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలకాలని ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మేకల నగేష్ మాదిగ



బూరు రవి మాదిగ డప్పు రామస్వామి మాదిగ ఎర్రోళ్ల బాబు మాదిగ తోకల చిరంజీవి మాదిగ ముక్కెర్ల లాలయ్య మాదిగ కోలేపాక వెంకట్ సిలువరు శ్రీనివాస్ మాదిగ జోగు వెంకట్, రాసమల్ల యాదగిరి సలోమి బచ్చలకూర స్వామి వల్లూరు బాబు మాదిగ పి గణేష్ పి నరేష్ దూల పల్లి శ్రావణ్ మాదిగ ఎర్రోళ్ల నర్సింగ్ దీపు మాదిగ అనిల్ మాదిగ నియోజకవర్గ జిల్లా రాష్ట్ర జాతీయ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లు ను నియమించాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 08:** 2007వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ ఆయన చేపట్టిన విద్యా వాలంటీర్లు నియామకం తో ఎంతోమంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మెట్ పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల లో విద్యా వాలంటీర్లు నియమించి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఖాళీగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్య వాలంటీర్ల కొరకు మండలాల వారీగా నోటిఫికేషన్లు జారీ చేసి రిక్రూట్మెంట్ లను జరిపేదని తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి తో పాటు విద్యార్థుల విద్యా బోధనకు నష్టం లేకుండా జరిగిందని అన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు నిర్వహించక పోగా విద్యా వాలంటీర్ల నియామక ప్రక్రియ సైతం నిలిపివేయడంతో ఎంతో మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం ప్రభుత్వం బడిబాట నిర్వహించిందని దీంతో గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని అన్నారు. వీరి సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరని అదే విధంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ లాంగ్ లీవ్ లాంటి ఇతర కారణాలతో ఉపాధ్యాయ ఖాళీలు ఏర్పడుతూనే ఉంటాయని వాటిలో విద్యా వాలంటీర్లు నియామకం సత్వరమే పూర్తి చేసి విద్యార్థుల విద్యా బోధనకు నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## మూడోవ వార్డు సాయిరాం పుర లో

# స్వచ దనం పచ్చ దనం కార్యక్రమం




**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగష్టు 08:** ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జువ్వాడి నర్సింగ్ రావు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు సాయి రాం పుర కాలనీ లో మున్సిపల్ కమిషనర్ శ్రీ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో ఇంటింటా జర సర్వే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ బి తిరుపతి వార్డు కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీ నారాయణ లు నీరు నిల్వ ఉన్న కూలర్ లలో నీరు ను తీసివేసి శు భ్రపరిచారు స్థానిక మూడొవ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ వార్డు ప్రజలకు వ్యాధులకు సంబంధించిన తగు సూచనలు తెలియజేస్తూ ఇంటి లోపల కూలర్ లలో పూలు కుండీలలో టైర్లు లో మరియు ఇతర నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల తయారై వాటి నుండి పలు రకాల అంటువ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండే ప్రాంతాలను శుభ్ర పరుచు కోవాలని తెలియజేస్తూ ఇళ్లలో వెలువడే చెత్తను బయట గాని మురికి కాలువలో గాని పడేయకుండా చెత్తను తడి పొడిగా వేరు చేసి మునిసిపల్ ఆటో కు ఇచ్చి మన ఇంటి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని



తెలియజేశారు. వీధులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను చిన్న పిల్లలను గాయాల పాలు చేయడమే కాకుండా చిన్న పిల్లల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి కాబట్టి ప్రజలు అలాగే చిన్న పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉంటూ పిల్లలను బయట తిరగనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించి కాలుష్య నివారణకు చేదోడు వాదోడుగా నిలవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ మున్సిపల్ ఇంజనీర్ అలాగే వార్డు అధికారులు నరేందర్ అంగన్వాడి టీచర్లు మాధవి శోభారాణి ఆర్ పి పుష్ప ఆశా వర్కర్ శారద మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పోషన్ అభియాన్ లో భాగంగా అంగన్ వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం అన్నప్రాశన



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 08:** కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో పోషన్ అభియాన్ లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు . అనంతరం ఎఎన్ఎం రమ మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆమెటి శ్రీలత ఆశా వర్కర్ సుజాత బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కూలీలు నిరసన



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 08:** పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలని మల్లాపూర్ మండలం కొత్త దామరాజు పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు నిరసన తెలిపారు. చేసిన ఉపాధి హామీ పనికి సరైన సమయానికి ఉపాధి హామీ కూలి డబ్బులు అందక నిత్యావసర సరుకులకు అప్పులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నామని ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ లో ఉన్న బిల్లుల ను వెంటనే విడుదల చేయాలని కూలీలు కూలి పని చేసే ప్రదేశంలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబర్ పోరం అధ్యక్షుడు కాటి పల్లి రాజేందర్ రెడ్డి పలువురు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## కాటారంలో నిషేధిత గంజాయి ముఠా అరెస్టు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగష్టు 08 :** భూపాల్ పల్లి జిల్లా కాటారం మండల పరిధిలో గురువారం సాయంత్రం నిషేధిత గంజాయి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు కాటారం ఇంచార్జి సిఐ రామచంద్ర రావుకు అందిన సమాచారం మేరకు ఇండియన్ ఆయిల్ పంపు ఆదివారం పేట మూల మలుపు వద్ద సిబ్బందితో మాటు వేసి పట్టుకున్నారు . నంద కిషోర్ వెంకటస్వామి విష్ణు నిఖిల్ కార్తీక్ నిశ్వంత్ రోహిత్ రాజేష్ అనే వ్యక్తులు కిషోర్ అనే వ్యక్తి తన వెంట తెస్తున్న1.8 కేజీల గంజాయిని 36 వేలకు అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాను విచారించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు

## జీడిమెట్ల వెన్నెల గడ్డలో స్వచ్ఛ దనం - పచ్చదనం కార్యక్రమం




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 08:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం వెన్నెల గడ్డ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డ కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహా మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

ఈ కార్యక్రమంలో ఏఎంఓఎచ్ భార్గవ్ నారాయణ జె.రాజు రాజు రాజు అరవింద్ సతీష్ యశ్వంత్ వెంకు ఝాన్సీ నార్ల కంటి దుర్గయ్య నార్ల కంటి ప్రతాప్ సాయిలు ప్రభాకర్ రెడ్డి,చక్రి,కూన మహేష్ గౌడ్ అంజయ్య వీరేశం నాగదీప్ గౌడ్ బాబీ నీలా మాధురి మహేష్ ఈశ్వర్ మూర్తి శివ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో పచ్చ దనం స్వచ్ఛ దనం కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి ఆగష్టు 08:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో నాల్గవ రోజు పచ్చదనం - స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఆర్ఆర్ నగర్ కాలనీ 9వ వార్డు హరి ప్రియ అపార్ట్మెంట్ లో హెల్త్ క్యాంపు నిర్వహించి డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధుల గురించి టెస్టులు చేసి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో 9 వ వార్డు కౌన్సిలర్ పారుపల్లి తిరుపతి మరియు వార్డు అధికారి ప్రియ మాల ఎఎన్ఎం మంజుల ఆశా వర్కర్ పద్మజ ఆర్పీ శైలజ వార్డు అధ్యక్షులు రాజిరెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సుంకే విజయ్ కుమార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# లోక్‌సభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు



ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించలేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కిరణ్ రిజిజు సభలో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందిరకీ ఒకేలా ఉండాలన్నారు. మతాలవారీ న్యాయం ఉండదన్నారు. ఈ బిల్లు ద్వారా ఎవరి హక్కులను హరించడంలేదని, ముస్లిం సమాజంలో అందరికీ హక్కులు కల్పించే ఉద్దేశంతో ఈ సవరణ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. బిల్లుపై సంప్రదింపులు చేయకుండా.. ఏకపక్షంగా తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తర్వాత వక్ఫ్ బోర్డు చట్టంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించామని, ఎంతోమంది ప్రజలతో మాట్లాడి.. వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా బిల్లు తీసుకొచ్చినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల అభిప్రాయాలు స్వీకరించామన్నారు. ఎవరిని సంప్రదించకుండా బిల్లు తీసుకొచ్చామనడం సరికాదన్నారు.

**మాఫియాల నాయకత్వంలో..**

వక్ఫ్‌బోర్డుల పేరుతో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఎందరో ముస్లింలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. మాఫియా నాయకత్వంలో వక్ఫ్‌బోర్డులు నడుస్తున్నాయని చెప్పారని, వాళ్లపేర్లు తాను సభలో చెప్పడం సమంజసం కాదన్నారు. ఎందరో సామాన్య ప్రజలతో మాట్లాడిన తర్వాత వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఢిల్లీ, పాట్నా, లక్నో, జమ్ము–కశ్మీర్‌లో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఏపీ, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్.. ఇలా అన్ని రాష్ట్రాల నుంచి ముస్లిం సంస్థల ప్రతినిధులు వచ్చి వక్ఫ్‌బోర్డులో అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు చేశారని, వక్ఫ్‌బోర్డును కాపాడటంతో పాటు ఇప్పటివరకు అవకాశాలు పొందని ముస్లిం సమాజం అవకాశాలు పొందే విధంగా సవరణలు తీసుకొస్తున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

**రాజకీయం వద్దు..**

వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ఈ విషయంలో విపక్షాలు రాజకీయం చేయవద్దని కిరణ్ రిజిజు కోరారు. ఈబిల్లును వ్యతిరేకించే వ్యక్తులను ముస్లిం సమాజం క్షమించదన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే వ్యక్తులను సామాన్య ముస్లింలు ఎప్పటికీ గుర్తించుకుంటారని తెలిపారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం కొన్ని పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించడం సరికాదన్నారు. ప్రతి సభ్యుడు ఈ బిల్లుకు మద్దతు తెలిపాలని కిరణ్ రిజిజు కోరారు.

# వయనాడ్‌కు ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,** ఆగస్ట్ 08: ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళలో వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్ట్ 10వ తేదీన.. అంటే శనివారం ఆ యా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పునరావాస కేంద్రాలను సైతం ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శించనున్నారు.

**జాతీయ విపత్తుగా ప్రకటించాలని..**

వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. అలాంటి వేళ ప్రధాని మోదీ వయనాడ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన అనంతరం జాతీయ విపత్తుగా ప్రధాని మోదీ ప్రకటించే అవకాశముందని ఓ చర్చ సైతం తాజాగా ఊపందుకుంది.

**417కు చేరిన మృతులు..**

వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే



వందలాది మంది గల్లంతయ్యారు. వారి కోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న సంగతి తెలిసిందే.

**లోక్‌సభలో జీరో అవర్‌లో...**

మరోవైపు బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో వయనాడు అంశంపై వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. వయనాడ్ ప్రజలకు నష్ట పరిహారం ప్రకటించాలని మోదీ ప్రభుత్వాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఈ విపత్తు సంభవించిన ప్రాంతాల్లో తాను పర్యటించానన్నారు. ఈ విపత్తులో మొత్తం కుటుంబం కుటుంబమే తుడుచు పెట్టుకుని పోయిందన్నారు. ఇక కొన్ని చోట్ల అయితే కుటుంబంలో ఒక్కరు మాత్రమే మిగిలారని చెప్పారు. అదీ కూడా ఇంట్లో పెద్ద వారు లేకుంటే చిన్నారుల్లో ఒక్కరే మిగిలి ఉన్నారని... ఇటువంటి ఘటనలు వయనాడ్ జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా వివరించారు.


**పర్యటించిన ప్రియాంక, రాహుల్...**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ ఇటీవల వయనాడ్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల కీలక ప్రకటన చేశారు. భారీ వర్షాలు, వరదలపై కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని చెప్పారు. కానీ కేరళ ప్రభుత్వం తమ హెచ్చరికలను బేఖాతరు చేసిందన్నారు. దీనిపై కేరళ సీఎం పినరయి రవి స్పందించారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. ఆ క్రమంలో హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేరళ సీఎం పినరయి రవి ఖండించారు.

# బయో బిటుమెన్ మిశ్రమంతో రోడ్లు..

## వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ!

రోడ్ల నిర్మాణంలో 35శాతం వరకు బయో బిటుమెన్ మిశ్రయం ఉపయోగించనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. దాంతో ప్రభుత్వం రూ. 10వేలకోట్ల వరకు ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. పెట్రోలియం ఆధారిత బిటుమెన్‌లో 35శాతం వరకు లిగ్నిన్‌ను కలిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని.. ఇందులో ఎక్కువ భాగం ఇతరదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. బిటుమెన్ అనేది ముడి చమురు నుంచి వెలువడిన నల్లటి పదార్థం. రోడ్లతో పాటు పైకప్పులను నిర్మించేందుకు విస్తృతంగా ఉపయోగిస్తారు. రాజ్యసభలో ఓ ప్రశ్నకు గడ్కరీ సమాధానం ఇస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ భారత్‌ది అని తెలిపారు. 90శాతం వరకు బిటుమెన్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. 2023–24లో 88 లక్షల టన్నుల వినియోగం ఉందని.. 2024–25లో 50శాతం వరకు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. వార్షిక దిగుమతి నుంచి రూ. 25వేల నుంచి రూ. 30వేల కోట్లు ఉంటుందని చెప్పారు. రైతులు ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడంతో పాటు ఇంధన ఉత్పత్తిదారులుగా మారుతున్నారని తెలిపారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్



ఇన్‌స్టిట్యూట్ (%జ==×%), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం డెహ్రాడన్ వరిగడ్డి నుంచి బయో బిట్‌మిట్‌ను అభివృద్ధి చేశాయని చెప్పారు. వరిగడ్డిని దహనం చేస్తుండడంతో ఢిల్లీలో వాయు కాలుష్యం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. టన్ను వరిగడ్డి పొట్టు నుంచి 30శాతం వరకు బయో బిటుమెన్, 350 కిలోల బయో గ్యాస్ వస్తుందన్నారు. బయో బిటుమెన్‌ను తారుగా మార్చడం విజయవంతమైందన్నారు. దాంతో రూ. 10వేలకోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. పేటెంట్ కోసం ఇప్పటికే దరఖాస్తును సమర్పించామన్నారు. పెట్రోలియం ఆధారిత తారు కిలో రూ. 50 పలుకుతుందన్నారు. బయో మాస్‌తో తయారు చేసిన బిటుమెన్ ధర కిలో రూ. 40కే వస్తుందన్నారు. పానిపట్‌లో వరి గడ్డితో రోజుకు లక్ష లీటర్ల ఇథనాల్‌ను తయారు చేసే ప్రాజెక్ట్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఉందని తెలిపారు. రోజుకు 150 టన్నుల బయో బిటుమెన్, సంవత్సరానికి 88వేల టన్నుల బయో ఏవియేషన్ ఇంధనం సైతం తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మనకు 450 ప్రాజెక్టులు ఉన్నాయని.. గడ్డిని బయో సీఎన్‌జీగా మారుతున్నామని.. లిగ్నిన్‌ను సైతం పొందుతున్నామన్నారు. ఈ 450 ప్రాజెక్టులు హర్యానా, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయని.. ఇక్కడ బయోమాస్ (స్టబుల్) బయో–సీఎన్‌జీగా మారుస్తుందని.. లిగ్నిన్ లభిస్తుందన్నారు. దాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్డర్లు సైతం ఇస్తున్నామన్నారు. దిగుమతులను తగ్గించడంతో పాటు వాయు కాలుష్య సమస్యను సైతం పరిష్కరించబోతుందన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చాలా పర్యావరణ అనుకూల నిర్ణయాలు తీసుకుందని.. ఫ్లై యాష్‌ని సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు.

---

## పుణేలో 73కు పెరిగిన జికా వైరస్ కేసులు

**ఈరోజు 7 కేసులు నమోదు**

**జికా వైరస్ సోకిన వారిలో 26 మంది గర్భిణిలు**

**జికా వైరస్ సోకిన వారిలో నలుగురు మృతి!**

మహారాష్ట్రలోని పుణేలో జికా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. ఈరోజు కొత్తగా మరో ఏడు కేసులు నమోదయ్యాయి. దీంతో పుణేలో కేసుల సంఖ్య 73కు చేరుకున్నాయి. నివేదికల ప్రకారం... ఇప్పటి వరకు నలుగురు మరణించారు. అయితే, మృతుల అసలు కారణాలపై ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉంది. జికా సోకిన వారిలో 26 మంది గర్భిణులు ఉన్నారు. ఈ వైరస్ సోకిన వారిలో మిగిలిన వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. మృతి చెందిన నలుగురు రోగులు 68 నుంచి 78 ఏళ్ల వయస్కులు. “66 కేసులలో (నిన్నటి వరకు నమోదైన కేసులు) నాలుగు మరణాలు ఉన్నాయి. అయితే ఈ మరణాలు జికా వల్ల కాకపోవచ్చు. ఈ రోగులు ఇతర సమస్యల వల్ల కూడా బాధపడుతున్నారు. వారు వృద్ధులు” అని ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మరణాలకు అసలు కారణంపై పూర్తి వివరాల కోసం పుణే మున్సిపల్ కార్పోరేషన్ ఆరోగ్య విభాగం నివేదికలను మహారాష్ట్ర ప్రభుత్వం డెత్ ఆడిట్ కమిటీకి పంపించింది. పుణేలో ఈ ఏడాది జూన్ 20న తొలి జికా వైరస్ కేసు నమోదైంది. ఎరండ్వానే ప్రాంతంలో 46 ఏళ్ల డాక్టర్, అతని 15 ఏళ్ల కూతురుకు పాజిటివ్ వచ్చింది.

## షేడ్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగ వృద్ధుల సంక్షేమ కేంద్రంలో అన్నదానం



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి ఆగష్టు 08:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో షేడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగ వృద్ధుల సంక్షేమ కేంద్రంలో కీర్తి శేషులు గట్టు సరోజన పుట్టిన రోజు జ్ఞాపకార్థం సందర్భంగా భర్త శ్రీనివాస్ గౌడ్ కుమారులు హనీష్ ధనుష్ లు వృద్ధులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమం లో గొడుగు ఆశీర్వాదం బొద్దున భూమయ్య సుంకే విజయ్ కుమార్ సతీష్ సంతోష్ మరియు మిత్రులు పాల్గొన్నారు

## ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయింది



ప్రపంచమంతా గందరగోళంలో ఉందని.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అత్యంత హింసాత్మక దశ అని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. ఢిల్లీలో భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ) ఆధ్వర్యంలో సైనిక మందుగుండు సామగ్రిపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ వాతావరణం మారుతున్న స్థితిలో ఉందన్నారు. రెండు యుద్ధాల కారణంగా ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయిందన్నారు. మనం చుట్టూ చూసిన సమయంలో ప్రపంచం కల్లోలం ఉందని కనిపిస్తుందన్నారు. లిబియా, సిరియా, యెమెన్, అర్మేనియాలో యుద్ధాలు కొంతకాలంగా శాంతించిందన్నారు. కానీ, శాశ్వత శాంతి ఇప్పటికీ అస్పష్టంగా ఉందన్నారు. మయన్మార్, సూడాన్, కాంగోలో విభేదాలు ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న హింసాకాండ రక్షణ సామాగ్రితో సహా ప్రపంచ సరఫరా గొలుసులను ప్రభావితం చేసింది. ఈ పరిణామం భారత్‌కు కూడా ఒక అవకాశమన్నారు. బంగ్లాదేశ్‌లో ఇటీవలి రాజకీయ సంక్షోభం నేపథ్యంలో భారతదేశ సరిహద్దు పరిస్థితులపై స్పందించారు. భారతదేశానికి భద్రతా సవాళ్లు ఉన్నాయని.. జమ్మూ కశ్మీర్‌లో పాక్.. చైనాతో చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం ఇప్పటికీ కొలిక్కి రాలేదన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. దాంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో పాటు దేశాన్ని విడిచి వదిలివెళ్లాల్సి వచ్చింది. వేలాది మంది నిరసనకారులు ఆమె నివాసంలోకి చొరబడి ధ్వంసం చేశారు. పార్టీ కార్యాలయాలకు సైతం నిప్పుపెట్టి సంబరాలు చేసుకున్నారు. నోబెల్ పురస్కారం గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానున్నది.

## ఇది ముస్లింల మేలు కోరే సర్కార్ కాదు..!

## వక్ఫ్ బిల్లుపై చంద్రశేఖర్ ఆజాద్

వక్ఫ్ బిల్లుపై ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరాం) ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. అసలు మోదీ ప్రభుత్వం ముస్లింల మేలు కోరే ప్రభుత్వమేనా అనేది మనం ఆలోచించాలని అన్నారు. ముస్లింల ప్రయోజనాల కోసం వారు ఏ చట్టాన్ని అయినా రూపొందించారా అని ప్రశ్నించారు.ముస్లింల మేలు కోసం ఏ ఒక్క పథకమైనా తీసుకొచ్చారా అని నిలదీశారు. ఈ ప్రభుత్వం మౌలానా ఆజాద్ స్కాలర్‌షిప్‌ను రద్దు చేసింది. మదర్సాలకు నిధులను నిలిపివేసిందని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ముస్లింల మేలు కోరే ప్రభుత్వం కాదని ఆజాద్ స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని విస్మరించి వారు ఎలా ముందుకెళతారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. మీరు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే తాము ఎట్టిపరిస్థితుల్లో మౌనంగా కూర్చోబోమని హెచ్చరించారు. ప్రభుత్వానికి మెజారిటీ ఉందని, వారు బిల్లులను ఆమోదించుకున్నా తాము అడ్డుకోలేమని చెప్పారు. అయితే ఏదైనా తప్పు జరిగితే తాము గళమెత్తుతామని స్పష్టం చేశారు. మీరు ముస్లింలను బలహీనపరచాలని కోరుకుంటున్నారని, ఇప్పటికే దేశ విభజనతో మనం అనర్థాలను చవిచూశామని చెప్పారు. హిందూ ముస్లింలపై తాను రాజకీయాలు చేయాలనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా అంశాల వారీగా రాజకీయాలు ఉండాలని చెప్పారు.

## షేక్ హసీనా భారత్‌ను ఎప్పుడు వీడుతారో చెప్పలేం

బంగ్లాదేశ్ లో ఇప్పటికీ కల్లోలం సద్దుమణగలేదు. దేశంలో ఇంకా హింసాకాండ కొనసాగుతోంది. తాజా పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలే భారత్ కు ముఖ్యమని వెల్లడించింది. బంగ్లాదేశ్ లో మైనారిటీ వర్గాలపై దాడుల ఘటనలను గమనిస్తున్నామని తెలిపింది. బంగ్లాదేశ్ లోని భారతీయుల భద్రతపై అధికారులను సంప్రదిస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. పొరుగుదేశంలో శాంతిభద్రతల పునరుద్ధరణ త్వరగా జరగాలని ఆశిస్తున్నామని తెలిపింది. బంగ్లాదేశ్ లో ఇప్పటికీ ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఇది ఆందోళన కలిగించే అంశమని వెల్లడించింది. ఇక, ప్రధాని పదవికి రాజీనామా చేసి ఢాకా నుంచి భారత్ వచ్చిన షేక్ హసీనా ఎప్పుడు భారత్ ను వీడుతారనేది చెప్పలేమని, షేక్ హసీనా భవిష్యత్ ప్రణాళిక గురించి తెలియదని విదేశాంగ శాఖ వివరించింది.

## మహారాష్ట్ర, హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే వక్ఫ్ బిల్లు : గౌరవ్ గగోయ్

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మతపరమైన అంశాలు చాలా సున్నితమైనవని, వీటికి సంబంధించిన వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు తగవని తాము ప్రభుత్వానికి సూచిస్తామని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్ పేర్కొన్నారు. కానీ ప్రభుత్వ తీరు చూస్తుంటే కాషాయ పాలకులకు ఏ ఒక్కరి సంక్షేమం పట్టదని ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే రాజకీయాలపై ఫోకస్ పెట్టిందని అర్థమవుతున్నదని గగోయ్ ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు, 2024ను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. కాగా, ఈ బిల్లును రాజ్యాంగంపై దాడిగా కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అభివర్ణించారు. ఈ సవరణ బిల్లు ద్వారా వక్ఫ్ గవర్నింగ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను కూడా సభ్యులుగా చేర్చే నిబంధనను తీసుకొస్తున్నారని అన్నారు.

# తెలంగాణకు పెట్టుబడులు నిజమే

-మొదటిపేజీ తరువాయి

విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే మీటింగ్‌లు చేస్తున్నామని జయేష్ రంజన్ వీడియోలో స్పష్టం చేశారు.

**హైదరాబాద్‌కు చార్లెస్ స్క్వాబ్...**

ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సంస్థను నెలకొల్పేందుకు సిద్ధమైంది. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు ఈరోజు అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్.. ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్ ఆపిల్ పార్క్ వెళ్లనున్నారు. ఆపిల్ మ్యానిఫాక్చర్ టీమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి



భేటీ కానున్నారు. ట్రినేట్ కంపెనీ సీఈఓతో చర్చించనున్నారు. ఆరమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీతో భేటీ అయి హైదారాబాద్‌లో ఆ కంపెనీ డేటా సెంటర్స్ విస్తరణ కోసం చర్చలు నిర్వహించనున్నారు. పలువురు టెక్ కంపెనీల ప్రతినిధులతో లంచ్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. అంగెన్ సంస్థ సీనియర్ లీడర్‌షిప్‌తో పెట్టుబడులపై చర్చలు నిర్వహించనున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ రెనేశాస్ తో, మ్యానిఫాక్చర్ సంస్థ అమాట్‌తో ఇన్వెస్ట్‌మెంట్‌పై చర్చలు నిర్వహించనున్నారు. పలు బిజినెస్ సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్ పాల్గొననున్నారు. అలాగే నిన్న (బుధవారం) ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సఫలం కానున్నాయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, స్కిల్ యూనివర్సిటీ, ప్రజారోగ్య రంగాల్లో సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీకి నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 400 కోట్లు పెట్టుబడితో ఇన్జెక్టబుల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా వివింట్ సంస్థ కృషి చేస్తామని తెలిపింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ డెవలప్మెంట్ కోసం కార్నింగ్ కంపెనీ సహకరిస్తామని తెలిపింది. అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగంలో సహకారం కోసం కార్నింగ్ కంపెనీతో తెలంగాణ సర్కార్ ఎంఓయూ కుదుర్చుకుంది.ఖ

# ఖమ్మం జిల్లా డెంగ్యూ విజృంభణ

**ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో డెంగీ కేసుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. డెంగీ వ్యాప్తితో రాష్ట్రంలోని ఐదు జిల్లాలు హైరిస్క్ జోన్లో ఉన్నట్లు గుర్తించగా.. జాబితాలో ఖమ్మం జిల్లా పేరు సైతం ఉండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఉన్నతాధికారుల సూచనలతో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా జ్వరాలు జనాన్ని మంచాన పడేస్తున్నాయి. కాగా డెంగీ కేసుల నమోదు మాత్రం గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇటీవల రోజుల తరబడి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో నివాస ప్రాంతాలు మురుగు నీరుతో నిండిపోయాయి. దీంతో దోమల వ్యాప్తి బాగా పెరిగిపోయింది. ఈ ఫలితంగానే ప్రజలు డెంగీ బారిన పడుతున్నారుజ్వరాలతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రితో పాటు జిల్లాలో రెండు ఏరియా ఆస్పత్రులు, నాలుగు సీహెచ్ సీలు, 26 పీహెచ్సీలు, 224 సబ్సెంటర్లు, 161 పల్లె దవాఖానాలు ఉన్నాయి. జ్వరాలతో బాధపడుతూ వచ్చిన వారితో ఇవన్నీ కిటకిటలాడుతున్నాయి. మరికొందరు ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా క్యూ కడుతున్నారు. డెంగీతో పాటు మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు కూడా విజృంభిస్తుండడంతో వైద్య ఆరోగ్యశాఖ ర్యాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో డెంగీ కేసులు నమోదైనా వెంటనే అదుపులోకి వస్తున్నాయి.వర్షాకాల సీజన్లో ఏటా జిల్లాను డెంగీ వణికిస్తోంది. ఈ ఏడాది జూలై నుంచి డెంగీతో బాధపడు తున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుండడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. 2021లో 944 మందికి, 2022 ఏడాదిలో 711 మందికి, 2023లో 530 మందికి అధికారిక లెక్కల ప్రకారం డెంగీ సోకింది. అయితే ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారు ఇంకా ఎక్కువ మందే ఉంటారని అంచనా. ఈ గణాంకాల ఆధారంగా గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాలపై వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించి స్థానికులకు అవగాహన కల్పించడమే కాక వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది.ఈ ఏడాది జిల్లాలో డెంగీ కేసులు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి.




జిల్లాలో ఇప్పటి వరకు 12,621 మంది నుంచి శాంపిళ్లు సేకరించగా.. 306 కేసులు నమోదయ్యాయి. సీజన్తో సంబంధం లేకుండా జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్లో కూడా నెలకు 30 నుంచి 40 కేసులు నమోదవడం గమనార్హం. మే, జూన్లో కాస్త తగ్గినా జూలైలో మళ్లీ కేసుల సంఖ్య పెరిగింది. జూలైలో 109 కేసులు నమోదయ్యాయి.డెంగీ కేసుల విషయంలో జిల్లా హైరిస్క్ జోన్లో ఉండడంతో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో స్థానంలో ఖమ్మం జిల్లా నిలవడం ఆందోళన కలిగిస్తోంది. ఈసారి అత్యధికంగా తెలంగాణాలో అత్యధికంగా కేసులు నమోదవుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్రంలో హైరిస్క్ ప్రాంతాలను గుర్తించారు.ఇందులో ఖమ్మం జిల్లా కూడా ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. కొన్నేళ్లుగా నమోదైన డెంగీ కేసుల ఆధారంగా హైరిస్క్ జోన్లను గుర్తించి పరీక్షలు పెంచడంతో పాటు తరచుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 1వ తేదీనే ఆరు కేసులు నమోద య్యాయి. ఏటా జూలై నుంచి అక్టోబర్ వరకు జిల్లాలో ఎక్కువ కేసులు నమోదవుతుండగా ఈ ఏడాది జనవరి నుంచే డెంగీ పంజా విసిరింది.తాజా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే కేవలం వైద్య ఆరోగ్య శాఖ స్పందిస్తేనే సరిపోదు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే డెంగీ వ్యాప్తిని అరికట్టడం సాధ్యమవుతుంది. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి సంస్థలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా చూడాలి. ఫ్రైడే–డ్రైడే వంటి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరముంది. అటు వైద్య, ఆరోగ్య శాఖతో పాటు ఇతర శాఖలు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తిస్తూ ప్రజల్లో కూడా అవగాహన కల్పిస్తే డెంగీ బారిన పడకుండా కాపాడినట్లవుతుంది.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన 1912 హెల్ప్ లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. 108 తరహాలో విద్యుత్ సంస్థ హెల్ప్ లైన్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. గాలి పీల్చుకోవడం ఒక నిమిషం ఆగిపోతే ఎంత ప్రమాదమో విద్యుత్తు స్తంభిస్తే అంతే ప్రమాదంగా ప్రజలు భావిస్తున్నారని.. మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలని డిప్యూటీ సీఎం సూచించారు.

విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది.. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పని చేస్తున్నామనే భావన ఉద్యోగుల్లో ఉండాలి. ఆ భావన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మాకు బేషజాలు లేవు.. ఎంత చిన్నవారు సమస్యలు చెప్పిన వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పదోన్నతులు బదిలీలకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని భట్టి విక్రమార్క తెలిపారు.

## గత సర్కారు నిర్వాకంతోనే.. పంచాయతీలకు ఇక్కట్లు

**హైదరాబాద్:** గత ప్రభుత్వ నిర్వాకంవల్లే గ్రామ పంచాయతీలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే హక్కు వారికి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క(%వీఱఅఱర్‌వతీ ూఖ్ఱఎఖ్ఱ%) ధ్వజమెత్తారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో కనీసం పాల్గొనకుండా రాజకీయాలు చేయడం హరీశ్‌రావు(%ఝతీఅంష్ట్ర ఞశీ%)కు తగదన్నారు. 'పదే పదే అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మరు. మీ ప్రభుత్వ హయాంలోనే సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మర్చిపోయారా?' అని నిలదీశారు. ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి సీతక్క ఓ ప్రకటనలో ఖండించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.10,170 కోట్లు కేటాయించి రూ.5,988కోట్లే విడుదల చేసిందన్నారు. పంచాయతీలకు 44శాతం నిధులివ్వకుండా గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకుందని ఆరోపించారు. నేషనల్ రూర్బన్ (రూరల్ అర్బన్) మిషన్‌కు 2019 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయేనాటికి రూ.1,200 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు. స్వచ్ఛ భారత్‌మిషన్ కింద చేయించిన పనులకు సంబంధించి ఆరేళ్లుగా రూ.940 కోట్లు, రూరల్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.600కోట్ల బిల్లులు చెల్లించలేదన్నారు. బీఆర్ఎస్‌ప్రభుత్వం 2018 నూతన పంచాయతీ చట్టం ద్వారా అడ్వర్‌టైజింగ్, మైనింగ్ వంటి పన్నులను పంచాయతీలకు రాకుండా చేసిందని, పంచాయతీలను ఆదుకోకపోగా ఆర్థికంగా మరింత దెబ్బతీశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంచాయతీలకు నిధులు కేటాయించలేదన్నారు. కేసీఆర్ జన్మదినం కోసం ఫిబ్రవరిలో మొక్కలు నాటించారని విమర్శించారు. కాగా మూడు రోజుల్లోనే 25 లక్షల మొక్కలు నాటించామని, 29 వేల కిలోమీటర్ల రహదారులు, 18 వేల కిలోమీటర్లకుపైగా డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచామని, ఇది బీఆర్ఎస్ నేతలకు కనబడటంలేదని సీతక్క పేర్కొన్నారు.

## భారీగా పెరగనున్న మద్యం ధరలు

-మొదటిపేజీ తరువాయి

తయారీ కంపెనీలకు అనుమతులు కూడా ఇచ్చారు. ఇలా మద్యపానాన్ని తనవంతుగా ప్రోత్సహిస్తోంది కాంగ్రెస్ సర్కార్. రోజురోజుకు లిక్కర్ అమ్మకాలు జోరుగా పెరిగిపోతున్నాయి. అయితే ధర ఎంత ఉన్నా అమ్మకాలు మాత్రం ఆగవు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో బీర్ల ధరలు పెంచాలనే ఆలోచేన చేస్తున్నట్లు తెలుస్తోంది.బ్రూవరీలు ప్రస్తుతం బీర్ల ధరలు గిట్టుబాటు కావడం లేదని ప్రభుత్వానికి విన్నవించాయి. 10 నుంచి 12 శాతం ఎంచాలని ప్రతిపాదించాయి. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో బీర్ల అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపునకు ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం అన్నట్లుగా బ్రూవరీలు ఎదురు చూస్తున్నాయి.ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఆరు బ్రూవరీల్లో ఏటా 68 కోట్ల లీటర్ల బీరు తయారు చేస్తున్నాయి. ఆ బీరును తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కొనుగోలుచేసి.. మద్యం దుకాణాలకు సరఫరా చేస్తోంది. ఈ నేపథ్యంలో 12 బీర్ల కేసుకుగాను బ్రూవరీలకు బేవరేజెస్ కార్పొరేషన్ రూ.289 చెల్లిస్తోంది. పన్నులన్నీ కలుపుకొని కేసుకు రూ.1,400 చొప్పున రిటైలర్లకు (మద్యం దుకాణాలు) విక్రయిస్తుండగా.. ఇతర ఖర్చులన్నీ కలిపి మద్యం దుకాణాలవారులు కేసు రూ.1,800 చొప్పున విక్రయిస్తున్నారు. అంటే ఒక్కో బీరుకు ప్రభుత్వం బ్రూవరీల నుంచి కేవలం రూ.24.08కి కొనుగోలు చేస్తుంది. మద్యం షాపులకు ఒక్కో బీరును రూ.116.66 ధరకు అమ్ముతుంది. వినియోగదారు నుంచి రూ.150 వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీర్ల డిమాండ్‌కు తగ్గట్టు ప్రభుత్వ ఆర్డర్లపై బ్రూవరీలు బీర్లను ఉత్పత్తి చేస్తాయి.ఇక బీర్ల ధరలపై ప్రభుత్వం, బ్రూవరీలు రెండేళ్లకోసారి ఒప్పందం కుదుర్చుకుంటాయి. గడువు పూర్తయ్యాక ధరలను సవరిస్తాయి. ప్రతి రెండేళ్లకూ బ్రూవరీలకు చెల్లించే ధరను ప్రభుత్వం దాదాపు 10 శాతం మేర పెంచుతూ ఉంటుంది. చివరిసారిగా 2022 మేలో 6 శాతంచొప్పున రెండుసార్లు పెంచింది. నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈసారి 20?25 శాతం పెంచాలంటూ బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ మేర పెంచినట్లయితే ధరలను పెంచాల్సి ఉంటుంది. దీంతో ఈ ప్రభావం మందుబాబుపై పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 10 నుంచి 12 శాతం పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. ధరలు పెంచాలని నిర్ణయిస్తే కేవలం బీర్లపైనే ఉండనుంది. మిగతా వాటి ధరలు అలాగే ఉండనున్నట్లు తెలుస్తోంది

# డైలామాలో బీఆర్ఎస్ క్యాడర్..

త్వరలోనే కవితక్క వస్తది.. అక్క నేను గల్లీ గల్లీ తిరుగుతాం.. పార్టీకి మళ్ళీ మంచి రోజులు వస్తాయి అంటూ ఇటీవల జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ క్యాడర్ లో జోష్ నింపే ప్రయత్నం చేశారు. కేటీర్ పర్యటన తర్వాత వలసలకు బ్రేక్ పడినట్లే అని బీఆర్ఎస్ హైకమాండ్ భావించింది. కానీ మీటింగ్ జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే కోరుట్ల మున్సిపల్ ఛైర్పర్సన్ అనూహ్యంగా కాంగ్రెస్ గూటికి చేరారు. త్వరలోనే మెట్ పల్లి మున్సిపల్ లో కొద్ది మంది ముఖ్య కౌన్సిలర్లు కూడా హస్తం గూటికి చేరతారనే ప్రచారం ఊపందుకుంది. దీంతో వలసల నేపథ్యంలో ఇంతకాలం గులాబీ పార్టీకి కంచుకోటగా జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం ఆ పార్టీ మనుగడ కష్టంగా మారింది.వలసల నేపథ్యంలో బీఆర్ఎస్ సెకండ్ క్యాడర్ డైలమాలో పడినట్లు గా తెలుస్తుంది. పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న ఎమ్మెల్సీ కవిత జైలు పాలవడం.. రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, మరోవైపు పార్టీ ఫిరాయింపులతో బీఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా ఢీలా పడింది. జగిత్యాలలో గెలిచిన సంజయ్ పార్టీ మారడం, ధర్మపురి కి కొప్పుల దూరంగా ఉంటూ వస్తుండటంతో ఆ రెండు నియోజకవర్గాలలో పరిస్థితి పూర్తిగా తారుమారైంది. కోరుట్లలో ఎమ్మెల్యే గా ఉన్న డాక్టర్ సంజయ్ ఒంటరి పోరాటం చేస్తున్నప్పటికి వలసలకు బ్రేక్ వేయలేక పోతున్నారు. దీంతో చాలా వరకు సెకండ్ క్యాడర్ లీడర్లు కూడా పార్టీలో కొనసాగుదామా లేదా అనే విషయంలో తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ అధిష్టానం క్యాడర్ కాపాడుకోవడం లో సక్సెస్ అవుతోందో లేదో అన్నది చూడాల్సి ఉంది.అసెంబ్లీ ఎన్నికలకు ముందే అవిశ్వాసం అస్త్రంతో జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ ఖాతాలో పడింది. ఆ తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇటీవల కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మెట్ పల్లి బల్దియా ను కూడా హస్తగతం చేసుకునేందుకు కాంగ్రెస్ లీడర్లు పావులు కదుపుతూ వస్తున్నారు. వచ్చే స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ ఈ ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపినట్లు గా తెలుస్తుంది. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గ్రామ స్థాయి నుండి మున్సిపాలిటీ ల వరకు చాలా మంది గులాబీ లీడర్లు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న జోష్ లో ఉన్న కాంగ్రెస్ లీడర్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనే లక్ష్యం తో కారు పూర్తిగా ఖాళీ చేయాలని చూస్తున్నారు.జిల్లాలో గులాబీ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇంతకాలం పార్టీకి విధేయులుగా ఉన్న లీడర్లే ఒక్కొక్కరుగా చేజారుతుండడం ఆ పార్టీ హైకమాండ్ ను కలవరపెడుతుంది. దీంతో చివరి అస్త్రంగా త్వరలోనే ఎమ్మెల్సీ కవిత జైలు నుండి వస్తుందని, రాగానే జగిత్యాల కేంద్రంగా బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తుందని బీఆర్ఎస్ అధిష్టానం ప్రచారం చేస్తోంది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల, కోరుట్ల లో ఎమ్మెల్సీ కవితకు పట్టు ఉండటమే కాక సెపరేట్ క్యాడర్ ఉంది. దీంతో వలసలకు పులిస్టాప్ పెట్టేందుకే ఎమ్మెల్సీ కవిత పేరు తెరపైకి తీసుకు వస్తున్నట్లుగా స్పష్టం అవుతుంది. ఇటీవల జగిత్యాలలో పర్యటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలోనే కవిత బయటకు వస్తుందని చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలాన్ని చేకూర్చుతున్నాయిజిల్లా కేంద్రంతో పాటు,కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ పట్టణాలలో బిఆర్ఎస్ టౌన్ లీడర్లు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇప్పటికే చాలామంది పార్టీ మారగా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవాళ్లు పార్టీ కార్యక్రమాలతో సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆ పార్టీ హైకమాండ్ పిలుపునిస్తున్న కార్యక్రమాలను సక్సెస్ చేసేందుకు గ్రామాల్లో ఉండే లీడర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.



పట్టణంలో ఏ ప్రోగ్రాం చేసిన టౌన్ లీడర్ల కన్నా గ్రామస్థాయి లీడర్లే ఎక్కువగా దర్శనమిస్తున్నారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాల నుండే భారీగా జన సమీకరణ చేయగా జగిత్యాల, ధర్మపురి, రాయికల్ నుండి క్యాడర్ నామమాత్రంగానే హాజరైంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com